UTF

# ఆం.ప్ర. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
# A.P.UNITED TEACHERS' FEDERATION

Ph No: **27677242** Fax No: **27650366** **email: aputf2000@yahoo.com**

**ప్రచురణార్థం** తేది: 14.09.2011

## ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌పై
## ఆర్థికశాఖ వివరణ ఉత్తర్వులు విడుదల - యుటియఫ్ హర్షం

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నూతన అప్రయత్న పదోన్నతి పథకం (6/12/18/24) సం॥ల స్కేళ్ళు) అమలు జరపటంలో ట్రెజరీ అధికారులు, డ్రాయింగ్ అధికారులు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలపై యుటియఫ్ ప్రాతినిధ్యం మేరకు సందేహ నివృత్తి చేస్తూ ఆర్థికశాఖ మెమో నం. 023400-A/163/P.C.II/2011, తేది. 09.09.2011 ద్వారా సానుకూల ఉత్తర్వులను బుధవారం (14.09.2011)నాడు విడుదల చేసిందని యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్. నారాయణ, ఐ. వెంకటేశ్వర రావులు తెలిపారు. ఆర్థిక శాఖ వివరణ ఉత్తర్వుల ప్రకారం....

1. 18 సంవత్సరాల SPP-I 'B' పదోన్నతి అనంతరం సాధారణ వార్షిక ఇంక్రిమెంటు తేదీ కొనసాగుతుంది.
2. జి.ఓ. 96 విడుదల అనంతరం 01.02.2010 నుండి 8/16/24కు బదులు 6/12/18/24 అమలు జరుగుతాయి. ఇతర నిబంధనలన్ని జి.ఓ. 93 ప్రకారం వర్తిస్తాయి.
3. ఒక ఉద్యోగి 01.02.2010 నాటికి 24 సం॥ల సర్వీసు పూర్తయినప్పటికీ, నిర్ణీత అర్హతలు లేక SPP-II స్కేలు పొందలేకపోయిన యెడల వారికి కూడా 01.02.2010 నుండి 18 సం॥ల SPP-I 'B' స్కేలు పొందే అర్హత ఉంటుంది.
4. ఉపాధ్యాయులకు 50 సం॥ల వయస్సు నిండినప్పుడు డిపార్టుమెంటల్ టెస్ట్‌ల ఉత్తీర్ణతతో నిమిత్తం లేకుండా రెండవ స్థాయి రెగ్యులర్ ప్రమోషన్ ఇస్తున్నందున ఆ మినహాయింపులే ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళకు కూడా వర్తిస్తాయి.

పై ఉత్తర్వులు విడుదల చేయడం వల్ల డ్రాయింగ్ అధికారులు, ట్రెజరీ అధికారులకు స్పష్టత ఏర్పడిందని అన్నారు. గత 4 నెలలుగా ఉపాధ్యాయులలో నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ ఆర్థికశాఖ సానుకూల ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల వారు హర్షం ప్రకటించారు.

**(ఎన్. నారాయణ)**
అధ్యక్షులు

**(ఐ. వెంకటేశ్వర రావు)**
ప్రధానకార్యదర్శి